## స్పెషల్ డ్రైవ్‌లో దరఖాస్తులను పరిష్కరించండి



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 11 నవంబరు, 2025 | పేజీలు : 08

### రైతులకు ఇబ్బంది కల్గకుండా

# పత్తి కొనుగోలు

#### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు:**రైతులకు ఇబ్బందులు కల్గకుండా పత్తి కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం ములుగు మార్కెట్ కమిటీ పరిధిలోని శ్రీ సాయి లక్ష్మి నరసింహ కాటన్ జిన్నింగ్ మిల్‌నందు అన్నంపల్లి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్ల సిసిఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్ల సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సిసిఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని, సమస్యల పరిష్కారం సాంకేతిక లోపాలు, సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా మార్కెట్ అధికారి సోనియా, ప్రజా ప్రతినిధులు, మిల్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి

#### హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

#### ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డిఆర్‌డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 41 దరఖాస్తులు

#### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 41 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితానికి పవిత్రమైనది ఆధ్యాత్మికం

#### ఆలయ ముస్తాబు....ముమ్మర ఏర్పాట్లు



**ప్రజాపక్షం/కొల్చారం** :ఆధ్యాత్మికం అంటే జీవితంలో అంతిమ అర్థం మరియు ఉద్దేశ్యం కోసం అన్వేషణ, ఇది వ్యక్తిగత ఎదుగుదల, అంతర్గత స్వభావం యొక్క అవగాహన, భౌతిక ప్రపంచం వెలుపల ఉన్న ఒక ఉన్నత శక్తి లేదా విశ్వ స్వభావంపై నమ్మకంతో ముడిపడి ఉంటుంది. దీనికి మతంతో సంబంధం ఉండవలసిన అవసరం లేదు మరియు మతపరమైన విశ్వాసాలు లేనివారు కూడా ఆధ్యాత్మికంగా ఉండవచ్చు. ఇది ఆత్మకు, స్వచ్ఛతకు, లేదా దైవిక స్వభావానికి సంబంధించినదని నాది తొగుట ఆశ్రమం పీఠాధిపతి నేటి రంగంపేట ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు శిష్యులకు వివరిస్తూ ఉంటారు. కాగా మండల కేంద్రమైన కొల్చారం లో గత 18 సంవత్సరాల క్రితం హనుమాన్ ఆలయ నిర్మాణం చేపట్టిన నాటి నుండి మండలం లోనే ఆధ్యాత్మిక భావన విస్తరించింది. పల్లె పట్టణం గ్రామం అనే తేడా లేకుండా స్వామి ఎక్కడికి ఆహ్వానించినా ఆలయాల నిర్మాణానికి ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు స్వామి చేస్తున్న పర్యటన అమోఘం. అయితే 18 సంవత్సరాల క్రితం శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామీ వారు కొల్చారం గ్రామం రావడం, ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడం, ఆలయాలు నిర్మించడం వంటివి ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఎక్కడైతే వారు ఆ ప్రక్రియ కు నాంది పలికారో అక్కడనే ఒక ధార్మిక కార్యక్రమం ఏర్పాటు చేయాలనీ సంకల్పించారు. కను అందులో భాగంగా 12 వ తేదీ బుధవారం నాడు హనుమాన్ మందిర్ వద్ద 365 లీటర్లు పాలచేత ఆంజనేయ స్వామి కీ అభిషేకం, అన్నదానం చేయడం జరుగుతుంది.కావున. భక్తులు సాంప్రదాయ దుస్తువులు ధరించి కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని హనుమాన్ ఆలయ కార్య నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయాన్ని ముస్తాబ్ చేశారు. పరిసర ప్రాంతాలన్నీ జెసిబి డోజర్లతో మట్టిపోసి చదును చేసి శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, చెన్నయ్య సిద్ధిరాములు, ఆశన్న గారి అంజయ్య, రామకృష్ణ గౌడ్, సంజీవ్ రావు, సుదర్శన్, అశోక్ గౌడ్, పాంద్ర వెంకటేశం,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి

### మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదని, రాష్ట్రంలో కొడంగల్ నియోజకవర్గంలో అక్షయపాత్రకు ఇవ్వడాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారని, వారు అప్పులు తెచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం వండి పెడుతున్నారని సకాలంలో బిల్లులు రాక మధ్యాహ్న భోజన వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఒప్పుకోవడం జరిగిందని, వెంటనే గౌరవ వేతనం అమలు చేయాలన్నారు. అట్లాగే పెండింగ్ లో ఉన్న బిల్లులు కోడిగుడ్లు, 9, 10 వ తరగతి విద్యార్థుల బిల్లులు, 2000 అల్పాహార బిల్లులను విడుదల చేయాలన్నారు. కోడిగుడ్లు నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి 10 నెలలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని దాన్ని 12 నెలలకు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని సుగుణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన వర్కర్స్ భానుమతి, సుగుణ, స్వరూప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన తెలంగాణ సాహితీ శిఖరం



**ప్రజాపక్షం / జనగామ:**ప్రజా గొంతు మూగబోయింది. విప్లవ రచయిత, కవి అందె ఎల్లయ్య అలియాస్ అందెశ్రీ మృతి చెందారు. సోమవారం ఆయన మృతి వార్త తెలియగానే జనగామలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. జనగామలో కలియతిరిగిన అందె శ్రీ అతి తక్కువ వయస్సుల్లోనే మమ్మల్ని వీడిపోయాడంటు స్నేహితులు, మిత్రులు, గ్రామస్తులు కంట తడిపెట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూర్ మండలం, రేబర్తి గ్రామానికి చెందిన అందెశ్రీ పేద కుటుంబంలో జన్మించాడు. ఆయన మరణం వృదాకాదంటు అనేక మంది మిత్రులు, శ్రేయోభిలాషులు కంటతడి పెట్టిన పరిస్థితి

**కంటతడిపెట్టిన రేబర్తి**

అందెశ్రీ పుట్టిపెరిగిన రేబర్తి ఒక్కసారిగా కంటతడిపెట్టింది. మా బిడ్డడు అందెశ్రీకి ఏమైందన్న అర్థనాథాలు మిన్నంటాయి. ప్రతి ఇల్లు, ప్రతి గడప, పిల్లా పాపలు కన్నీరు మున్నీరయ్యారు. జయ జయహే గీతాలాపనతో రెబర్తికి గ్రామ పేరును పతాకస్థాయికి చేర్చిన అందె శ్రీ ఇక లేడు అంటు ప్రతి ఒక్కరు తమకు ఉన్న పరిచయం, అందెశ్రీ గ్రామంలో కదలాడిన సంఘటనలు గుర్తు చేస్తూ కన్నీరు మున్నీరయ్యారు.



**హనుమకొండ టౌన్ :** ప్రజాకవి, తెలంగాణ ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ మరణానికి చింతిస్తూ, అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బూర భిక్షపతి మాట్లాడుతూ అందెశ్రీ గొప్ప సహజకవని ఆయన మరణం సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో నాయకులు డాక్టర్ వెంగల్‌రెడ్డి, కవులు పల్లేరు వీరాస్వామి, నిధి, రాష్ట్ర లెక్చరర్ల సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ సంజీవయ్య, గాయకుడు వెంకన్న , వెంకట్రాజం, ప్రవీణ్, రాజమహమ్మద్, ఉదయ్ సింగ్, గజ్జెలస్వరూప, సుమ. గోపు సోమయ్య, రాజయ్య బి . రమాదేవి , కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులుగా అరసం ప్రధాన కార్య దర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ వ్యవహరించారు.

**నర్సంపేట :** నేల కూలిన తెలంగాణ సాహితి శిఖరమని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. ప్రముఖ కవి రచయిత అందెశ్రీ మృతి పట్ల తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా కమిటీ అందె శ్రీ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రత్యేక ఉద్యమంలో తన మాట పాటలతో అందెశ్రీ చేసిన కృషి మరువలేనిదన్నారు. మనిషిలో మానవత్వం కరువైపోయిందన్న గొప్ప కవి అందెశ్రీ అన్నారు. అంద శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఎన్నిక చేయడం ఆయనలో ఉన్న గొప్పతనం ఏమిటో తెలిసిపోయిందన్నారు. రాష్ట్రంలోని కవులను, గాయకులను, సాహితిలోకాన్ని వదిలి ఆకస్మికంగా అందెశ్రీ వెళ్లిపోవడం బాధాకరమన్నారు. అందెశ్రీ కుటుంబానికి తమ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, సోల్తి సాయికుమార్, మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో...**

నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించిన తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ నెల్లుట్ల సుమన్, కళాకారులు తాళ్ల సునీల్, యోచన, గాదెపాక బాబు, పడిదం రాజేందర్, బరిగేల రవీందర్, మేఘం, పవన్,పాల్గొన్నారు.



**వరంగల్ లీగల్ :** తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం తీరని లోటు అనితెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్స్ దుస్స జనార్ధన్, బైరపాక జయకర్ అన్నారు. అందెశ్రీ మృతితో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున నినాదాలతో కోర్టు నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ హాల్ లో జరిగిన అందెశ్రీ సంస్మరణ సభకు హనుమకొండ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్య నారాయణ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్స్ దుస్స జనార్ధన్, బైరపాక జయకర్, సీనియర్ న్యాయవాదులు ఎం. సహోదరు రెడ్డి, చిల్లా రాజేంద్రప్రసాద్, కొత్త రవి, మైదం జైపాల్, నల్ల మహాత్మ, బత్తిని రమేష్ గౌడ్, నీల సంజీవరావు ఈ కార్యక్రమంలో ఎండి నబి, కృష్ణ, గంధం శివ, వేముల రమేష్, రంజిత్, సునీల్, సాయిని నరేందర్, ఏక స్వామి, ఐఏఎల్ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి చిరంజీవి, డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.



**భీమదేవరపల్లి:**గొప్ప మానవత వాది తెలంగాణ ఉద్యమకారుడు తన పాటతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన అందేశ్రీ 64 సంవత్సరాల వయసులోనే అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. అందెశ్రీ కి ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మి రెడ్డి, జేఏసీ భీమదేవరపల్లి మండల చైర్మన్ డాగల సారయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి, కొలుగూరి రాజు, మండల సురేందర్, మాడుగుల కొమురయ్య ,మంగ రామచంద్రం ,రేణి గుంట్ల బిక్షపతి ,మాడుగుల అశోక్, సల్వాల తిరుపతి ,అప్పని బిక్షపతి చిదురాల స్వరూప పాల్గొన్నారు.



**హనుమకొండ టౌన్ :** తెలంగాణ ప్రజా కవి ఉద్యమకారులు అయిన అందెశ్రీ అకాల మరణం చెందడంతో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు కాళోజి జంక్షన్లో ఆయనకు నివాళులర్పించారు.అందెశ్రీ విద్యాభ్యాసం ప్రారంభం నుండి నేటి వరకు అనేక కష్టాలు ఎదుర్కొని ఒక ప్రజా ఉద్యమకారునిగా మాత్రమే కాక ప్రజా కళాకారునిగా ప్రజాకవిగా రాష్ట్ర ప్రజలను ఉత్తేజపరిచిన ఘనత ఆయనకు దక్కుతుంది తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర మరువలేనిది ఆయనకు మరొకసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు,ఐ ఎఫ్ టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, మహమ్మద్ ఖాన్,కమలాకర్ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని గొట్లకొండలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల కోసం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల పక్షాన ఎల్లపుడు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, ఆవుల శ్రీనివాస్, పొలిశెట్టి భాను, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, బండి శివకుమార్, రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేశ్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఒ

### పాము కాటుకు గురైన బాలుడి మృతిపై విచారణ



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** పాముకాటుతో బాలుడు మృతి చెందిన సంఘటనపై ప్రాథమిక విచారణ జరపడానికి ఏటూరునాగారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ గిరి ఎంసిహెచ్ మెడికల్ ఆఫీసర్‌తో కలిసి కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఓపి, ఇన్ పేషెంట్ సేవలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎమర్జెన్సీ డ్రగ్ స్టాక్, ఎక్స్పైరీ డేట్‌లను పరిశీలించారు. అందుబాటులో ఉన్న పాము కాటుకు ఉపయోగించే యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్స్ క్వాంటిటీ, ఎక్స్పైరీ పరిశీలన చేశారు. పాము కాటుకు గురైన బాలుడి మృతిపై పిహెచ్‌సి సిబ్బందిని విచారించి లిఖిత పూర్వక వివరణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శారద, స్టాఫ్ నర్స్ ప్రశాంతి, సుమలత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో బట్టల దుకాణం దగ్ధం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యుద్ఘాతంతో బట్టల దుకాణం దగ్ధమైన సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేటలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్ర కారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారిలో బొప్పరాతి రాజు అనే వ్యా పారి కొన్ని సంవత్సరాలుగా శివరామ క్లాత్ స్టోర్‌ను నిర్వహిస్తున్నాడు. జిల్లాలోని పలు అంగళ్లలో దుస్తులను విక్రయిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈషాపులోని బట్టలు, ఫర్నిచర్, ఇతర సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పోగవ్యాపించడంతో స్థానికులు గమనించి పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. షాపుపై ఫ్లోర్‌లో రాజుతోపాటు అతని తండ్రి భిక్షపతి నిద్రిస్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. దీంతో ఎదురుగా ఉన్న రేకులపై నుండి తండ్రి బిక్షపతిని తీసుకోని రాజు కిందకు దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. మంటలు అంటుకున్న దుకాణం షట్టర్‌ను తొలగించేందుకు పోలీస్‌లు, అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించినప్పటికి రాకపోవడంతో జేసీబీ సహాయంతో షట్టర్‌ను తొలగించారు. అప్పటికే మంటలు పూర్తి చెలరేగడంతో షాపులో ఉన్న బట్టలు, ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయింది. మంటను అదుపుచేసేందుకు సుమారు రెండుగంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. . సుమారు రూ.80 లక్షల ఆస్థినష్టం వాటిల్లినట్లు బాధితుడు రోధిస్తూ తెలిపారు. బొప్పరాతి రాజు బట్టల దకాణం పూర్తి కాలిపోవడంతో నర్సంపేట పట్టణంలోని బట్టల వర్తక సంఘం అధ్యక్షుడు కూచన రవీందర్ ఆధ్వర్యంలో పరామర్శించి అతనికి లక్షరూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# పరిపాలన విధానంపై సమగ్ర అవగాహన

### భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**గ్రామ స్థాయి పరిపాలనా విధానాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో శిక్షణా సివిల్ సర్వీసెస్ అధికారులు, విద్యా, వైద్య, వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ, డిఆర్డీఓ, ప్రణాళిక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం అవసరమని, అందుకోసం ఫీల్డ్ లెవల్ ఫంక్షనరీలతో సమన్వయం, గ్రామాలలోని ప్రజలతో నేరుగా ఇంటరాక్షన్ జరగాలని సూచించారు. సేవలు, సంక్షేమ పథకాల అమలు, సమస్యల గుర్తింపు, తక్షణ పరిష్కారంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. పలిమెల, మహా ముత్తారం మండలాల్లో అధికారులతో కలిసి ప్రాంతాలను సందర్శించి మహిళా సంఘాలు, రైతులు, యువతతో ఇంటరాక్షన్ కావాలని సూచించారు. సివిల్ సర్వీసెస్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాల కృష్ణ, సీపీఓ బాబూరావు, సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలపరిశీలన చేసిన ఆర్‌డిఒ



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని రైతువేదిక సమీపంలోని ప్రభుత్వభూమిలోని సర్వే నెంబరు 1228 / బి లో 21 గుంటల భూమి కలదు ఇందులో మండలకాంప్లెక్స్ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ,1.5 కోట్ల నిధులు మంజూరు చేసిన సంధర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్థల పరిశీలన చేయడం జరిగిందని హనుమకొండ జిల్లా ఆర్‌డిఒ రమేష్ రాథోడ్ తెలిపారు.ఈసంధర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ వేలేరు మండలానికి మండలకాంప్లెక్స్ నిర్మాణానికి స్థలపరిశీలన చేయడం జరిగిందని ఈస్థలం మండలప్రజలకు అనువైనదిగా ఉండడమేకాకుండా ఇదిప్రభుత్వ భూమి కావడం వలన త్వరలోనె మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోందని ఈప్రాంతం అభివృద్ధి చెందడమేకాకుండా ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు.కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆర్‌డిఒ రమేష్ రాథోడ్,ఎంఆర్‌ఒ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,పిఆర్ డిఇ శిరీష,ఆర్‌ఐ సురేందర్,మండల కాంగ్రేస్ పార్టీనాయకులు కత్తి సంపత్,మాజీ ఎంపిటిసి మాజీ కుడాడైరెక్టర్ బిల్ల యాదగిరి,లక్ష్మణ్ నాయక్,వివిద ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్



**ప్రజాపక్షం/ములుగు:**ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్తాయిలో పరిశీలించి ఆర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్, అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్‌డిఓ వెంకటేష్‌లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 61 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 07, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 10, ఉపాధి కల్పనకు 3, ఇతర శాఖలకు సంబధించినవి 30 దరకాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ త్రాగునీటి సమస్యలు, సీజనల్ వ్యాధులు, పారిశుధ్యంపై ప్రత్యేక దృషి పెట్టాలని సూచించారు. విధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కలెక్టరేట్ పరిపాలన అధికారి,పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన ఉద్యోగులందరికీ వేతనాలు చెల్లించాలి

### ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పుట్ట మహేందర్ రావు

**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** పల్లె దవాఖాన ఉద్యోగులందరికీ వేతనాలు చెల్లించాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పెద్ద పెండ్యాల వైద్యాధికారి డాక్టర్ పుట్ట మహేందర్ రావు అన్నారు. హనుమకొండ జిల్లాలోని పెద్ద పెండ్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ముందు నల్ల రిబ్బన్లు ధరించి మధ్యాహ్నం లంచ్ అవర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ముందు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు, గత 2 నెలల సెప్టెంబర్, అక్టోబర్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వం 2 నెలల వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రభుత్వ ఉద్యోగుల లాగానే వీరికి కూడా ప్రతినెలా 1వ తేదీన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. చెల్లించని పక్షాన ఈ నెల 17 నవంబర్ 2025 సోమవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం వద్ద మహాధర్నా చేస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. పల్లె దవాఖాన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారని,ప్రతి నెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి లేదని, గత 2 నెలలు గా జీతాలు అందకపోవటంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా ఉందన్నారు. ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా ఉందని, ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలు లో జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగిందని,కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదని, కావున సహృదయముతో అలకించి మా సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏఎన్ఎమ్ రజిత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**ప్రజాపక్షం/ వర్ధన్నపేట :** వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని రామ్ దాన్ తండ. డీసీ తండాలో పి ఏ సి ఎస్ అద్వర్యంలో వడ్ల కోనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన వరిదాన్యాని ప్రభుత్వమే మద్దతు ధరతో కోనుగోలు చేస్తుందని గుర్తు చేశారు. దళారుల చేంతకు పోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసి కోనుగోలు సెంటర్‌లో వడ్లు అమ్మకాలు చేసుకోవాలని సూచించారు. కేంద్రానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నివ్వహకులు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం, సినియర్ నాయకులు పోషాల వెంకన్న,ఏ ఓ శిరీష. గడ్డం సమ్మయ్య, గుగులోతు కిషన్, మాజీ సర్పంచ్ గోపాల్, తదితరులు పాల్గోన్నారు.

## హనుమకొండలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

### జెఎన్‌ఎస్ స్టేడియంలో ప్రారంభించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ :** డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై, డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్‌ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్‌ఎస్) ప్రారంభమైంది.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్, వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు.ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్‌ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్, ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు.సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్, మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్‌ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు.

ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన, క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు, ఇతర గణ్యులు హాజరయ్యారు.

### జేఎన్‌ఎస్ స్టేడియంలో సమగ్ర ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ర్యాలీ సాఫీగా సాగేందుకు జేఎన్‌ఎస్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి.ఒక ఫైర్ ఇంజిన్ సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్‌లో ఉంచారు. అత్యవసర వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు, 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా విధుల్లో ఉన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నిరంతర శుభ్రతను చూడగా మార్షలింగ్ ఏరియా, హ్యాండ్ బాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు.వేదిక మొత్తం లైటింగ్, జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రజలకు సహాయక కార్యక్రమాలు

**ప్రజాపక్షం / వరంగల్ :** భారత సేవాశ్రమ సంఘ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతంలోని తుఫాన్ మోంథా ప్రభావిత ప్రజలకు సహాయక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాధితులకు సహాయ వస్తువులు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఎన్ ఎన్ నగర్, మైసయ్య నగర్, వరంగల్ మండలం ఎన్టీఆర్ నగర్, ఎస్సీ కాలనీ , ఎస్ ఆర్ నగర్, భారత సేవాశ్రమ సంఘ్ సెక్రటరీ స్వామి మునీశ్వరానంద మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు 1000 టి షర్ట్స్ , 1000 చీరలు, 1000 ధోతీలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ఏఓ విశ్వ ప్రసాద్, తహసీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిస్టన్ పాఠశాల మాజీ ప్రిన్సిపాల్ మృతి

**ప్రజాపక్షం / జనగామ :**వందేళ్ల చరిత్ర కలిగిన ప్రిస్టన్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన భూపల్లి నాథానియేల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం రాత్రి జనగామ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరగగా ఆయనను ఏరియా హాస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. నాథానేయల్ మరణ వార్త విని పలువురు ధిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన నాథానియేల్ ప్రిస్టన్ పాఠశాలలో చదువుకోవడంతో పాటు జనగామలోనే స్థిరపడ్డారు. గత రెండేళ్ల క్రితమే పదవి విరమణ పొందారు. తండోపతండాలుగా వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. అనేక మంది పాస్టర్లు వచ్చి ప్రేర్ చేశారు.

# నిర్మల్ ఆస్పత్రిలో నిర్లక్ష్యం, సేవల లోపం

**మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్‌కు ఆప్ వినతి**



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌లో నెలకొన్న తీవ్ర వైద్య లోపాలపై, ముఖ్యంగా సిబ్బంది నిర్లక్ష్యం,అత్యవసర విభాగంలో నాణ్యత లేని సేవలు వంటి అంశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ నేతృత్వంలో పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలిసి,పేద ప్రజలకు సరైన,మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతూ,హాస్పిటల్‌లో నెలకొన్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని డిమాండ్ చేశారు.ఆప్ వినతిపత్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంటున్న వైద్యుల నిర్లక్ష్య వైఖరిని ప్రధాన సమస్యగా ఎత్తి చూపారు.ప్రభుత్వ హిస్పిటల్ వైద్యులు నిర్ణీత సమయానికి విధులకు సక్రమంగా హాజరుకాక పోవడం,వచ్చినా కొద్దిసేపటికే తిరిగి వెళ్లిపోవడం లేదా విధులు సరిగా నిర్వహించకపోవడం వంటి సమయపాలన లోపాన్ని ప్రదర్శిస్తున్నారని హైదర్ తీవ్రంగా ఆరోపించారు.అంతేకాకుండా,అత్యంత కీలకమైన ఎమర్జెన్సీ వార్డులో అనుభవజ్ఞులైన డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని,దీనికి బదులుగా అనుభవం లేని ఎంబీబీఎస్ వైద్య విద్యార్థులు(ఇంటర్న్‌లు) మాత్రమే అత్యవసర సేవలు నిర్వహిస్తున్నారని ఆప్ నాయకులు పేర్కొన్నారు.అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు అందకపోవడం వల రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అత్యవసర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి వైద్యులు పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని,దీనివల్లే సిబ్బందిలో బాధ్యతారాహిత్యం పెరిగిందని సయ్యద్ హైదర్ స్పష్టం చేశారు.ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు,వైద్యులు నిర్ణీత సమయపాలనను తప్పనిసరిగా పాటించేలా కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది.అత్యవసర విభాగంలో 24 గంటల అనుభవజ్ఞులైన డ్యూటీ డాక్టర్లు ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని,అలాగే సీనియర్ వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ లీఁ విధుల్లో ఉండి,వైద్య విద్యార్థుల సేవలను సమర్థవంతంగా పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.బాధ్యతారాహిత్యం ప్రదర్శించిన వైద్యులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కూడా ఆప్ డిమాండ్ చేసింది.జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ ప్రజా ఆరోగ్య సమస్యపై దృష్టి సారించి,పేద ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆమ్ ఆద్మీ పార్టీ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తోపాటు బి.శ్రీనివాస్,సిహెచ్.వినోద్ కుమార్,అబ్దుల్ సాదిక్,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎఫ్‌డిఓ పిల్లి శ్రీపతిని కలిసిన మత్స్య శాఖ సభ్యులు



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల మత్స్య శాఖ పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ఎఫ్ డీఓ పిల్లి శ్రీపతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మత్స్య శాఖ సంఘం అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి చెవు యాకయ్య, ఉపసర్పంచ్ పూజారి సంతోష్, సొసైటీ సభ్యులు ముద్రబోయిన వెంకన్న, పూజారి రాజసాగర్, పిల్లి మహేందర్, పూస ప్రభాకర్, గాలి రాజు, సోడెపు శ్రీనివాస్ తదతరులు కలిసి ఫిషరీస్ డెవలప్‌మెంటు ఆఫీసర్‌ని ఘనంగా సత్కరించారు. సంఘాలు బలోపేతంగా ఉండాలని, సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

**ప్రజాపక్షం/రాయపర్తి:** కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గన్నారం, రాయపర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పుల్లూరు దామోదర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మందాటి సుదర్శన్‌రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, మచ్చ రమేష్, జలగం యాకయ్య, సీసీలు యాదగిరి, సీఏ యాకయ్య, నిర్వాహకులు చెదుపాక సారయ్య, గారె లావణ్య, గారె పద్మ, గారె మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలతో ఇంటింటి సర్వే నిర్వహించాలి

**డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**



**ప్రజాపక్షం / వరంగల్ :** ఆశా కార్యకర్తలతో ఇంటింటి సర్వే నిర్వహించాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్ లో పర్యటించి అసంక్రమిత వ్యాధుల, ల్యాబ్ టెస్టుల రికార్డులను పరిశీలించి ప్రతి రికార్డులను అప్డేట్ చేయాలని ,ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు .అనంతరం పుప్పాలగుట్ట ప్రాంతంలో ఆరోగ్య కార్యకర్త ,ఆశా కార్యకర్తలతో ఇంటింటి సర్వేలో పాల్గొని గర్భిణీ స్త్రీల నమోదు, అసంక్రమిత వ్యాధుల నమోదు పరిశీలించి తగ్గు సూచనలు చేశారు . ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కార్యక్రమాల వారీగా అన్ని రికార్డులను ఆన్లైన్లో నమోదు చేయాలని, సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు, తీవ్రమైన నీళ్ల విరోచనాలు వ్యాప్తి చెంది అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందులో ప్రధానంగా దోమలు పెరగకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులను గురికాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్ వైద్యాధికారి డాక్టర్ దిలీప్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు .

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేద సారంగపాణి**



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేద సారంగపాణి అన్నారు. సోమవారం నర్సింగాపూర్ గ్రామ ఆదర్శ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సారంగపాణి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2,389, కామన్ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొర్రె లక్ష్మీ ఓదెలు, మాజీ ఉప సర్పంచ్ వేల్పుల సమ్మయ్య, రైతులు గొర్రె రాజయ్య ,దొనకొండ రాజిరెడ్డి, జూపల్లి రాజు, ఉడుత రవి, పల్లె వేణి భద్రయ్య, రేగులపాటి శ్రీరాములు, దిగిని సమ్మయ్య, బొడ్డుపల్లి స్వామి ,గుండేటి సంతోష్, కోట సదయ్య, ఆదర్శ గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు పల్లె వేణి సమ్మక్క, కార్యదర్శి వేల్పుల భాగ్య, కోశాధికారి సింగిరెడ్డి సబిత తదితరులు ఉన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :**గత ప్రభుత్వంలో గృహలక్ష్మి స్కీం ద్వారా ప్రొసీడింగ్ పొంది నిర్మాణంలో ఆగిపోయిన బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నటువంటి లబ్ధిదారులను ఆదుకోవాలని గృహలక్ష్మి లబ్ధిదారులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ఆత్మకూరు మండల కేంద్రంలో మెమోరాండం ఇచ్చి వేడుకున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో హడావిడిగా ఇచ్చినటువంటి గృహలక్ష్మి స్కీములో మా ఇళ్లను కోల్పోయి మేము రోడ్డున పడ్డాము. కొంతమంది లబ్ధిదారులు సగం ఇల్లు నిర్మించుకొని ఇక నిర్మించలేని స్థితిలో మరి కొంతమంది ఇండ్లు కూలగొట్టుకొని ముగ్గురు పోసుకొని ఎలాంటి డబ్బులు రాక నివాసం కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు.. వారిని దయతో మీ ప్రభుత్వం ఇండ్లు నిర్మిస్తారని వేడుకుంటున్నాం. ఈ సందర్భంగా మెమోరాండం సమర్పించిన వారిలో నాగెల్లి రాజు, తనుగుల శ్రీనివాస్, కొమ్ముల కిషోర్, జన్నారపు యాకుబ్, నాగెల్లి పోషయ్య, తనుగుల ఆనందం, నాగెల్లి సుగుణ, గృహలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిగా చెవ్వ భిక్షపతి

**ప్రజా పక్షం/నెక్కొండ:** గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా మూడో మహాసభలో చంద్రుగొండ గ్రామానికి చెందిన చెవ్వ బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. నెక్కొండ మండలం నుంచి బొడ్డు రవి, బోళ్ల భూపాల్, బుధుగొండ కుమార్, గడ్డల సతీష్ జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. బిక్షపతి మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి కోసం గొల్ల కురుమ సమాజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## వ్యాసరచన జిల్లా స్థాయి పోటీల్లో ప్రదీప్తికి రెండవ బహుమతి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సాయి ప్రదీప్తిక రెండవ బహుమతి సాధించినట్లు పాఠ్యాయుడు మద్దు మధు తెలిపారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీ సాట్,తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు.పాఠశాల నుండి వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న సాయి ప్రదీప్తిక ఉత్తమ ప్రతిభ కనబర్చి రెండవ బహుమతి పొందడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## యూడైస్ ఫాంలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఎంఇఒ బాల్నె ప్రకాస బాబు**



**ప్రజాపక్షం/మహదేవపూర్:** యూడైస్ ఫాంలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు సూచించారు.సోమవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో యూడైస్ ఓరియంటేషన్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్టైమ్స్ ఆఫ్ స్కూల్,కాలేజ్ హెచ్ఎం లకు యూడైస్ ఫాంలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.పాఠశాల నిర్వహణ ఫండ్స్ ద్వారా పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆదేశించారు.మండలంలో దాదాపు అన్ని పాఠశాల్లో వాష్ రూంలు ఉన్నాయని వర్కింగ్ కండిషన్‌లో లేని వాటిని ఆ కాలంలో మాత్రమే చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీ సంపత్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం లు పురుషోత్తం రెడ్డి,అనీల్ కుమార్,సిఆర్పిలు రాజయ్య,మహేష్,బానయ్య,సతీష్‌తో పాటు మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకాన్ని ద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రధాన మంతి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాంపెల్లి మనోజ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.పేద మధ్యతరగతి వారికి ఉజ్వల యోజన పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పథకంతో పొగరహిత వంటకాలు చేసుకోవచ్చని దీంతో మహిళల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పర్యావరణ హిత వాతావరణంలో వంటలు చేసుకోవచ్చని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ కొండాపూర్:**మండల పరిధి లోని మల్కాపూర్ లోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎస్ఎస్ చైర్మన్ ఆకులు పవన్ పారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సోసైటీ డైరెక్టర్లు అనంతయ్య, వీరేశం, సురేష్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి , రాములు మాజీ ఎంపిటిసిలు విజయ భాస్కర్,రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి, రచయిత , అందెశ్రీ, హఠాన్మరణం బాధాకరం

మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** ప్రజాకవి, రచయిత ,అందిశ్రీ, హఠాన్మరణం బాదాకరమ నిరాష్ట్రటిసిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. ప్రజాకవి ,రచయిత అందెశ్రీ హఠాన్మరణం బాదాకరం , 2004 సంగారెడ్డి దూందాంతో ఆయన పాటతో నాకు పరిచయమైనాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ పాటలు ప్రజలను చైతన్య పరిచాయి. తెలంగాణ గడ్డపై ప్రజాకవి, అందెశ్రీ , పేరు ఎప్పటికి నిలిచి ఉంటుందని ఎవరు మర్చిపోలేమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలది ప్రధాన పాత్ర ఆయన మరణం తెలంగాణ ప్రజలకి తీరనిటు అన్నారు. ఆయన మరణించినా అందెశ్రీ పాటికి మరణం లేదన్నారు. తనని పాట ఎప్పటికి సజీవనం గాను ఉంచుతుందన్నారు. అందెశ్రీ పాట వింటే పాటలో లీనమైపోతమన్నారు. సమాజం గురించి మనిషి గురించి మనుషులు ఎలా ఉండాలనే దానిపై అందెశ్రీ పాటలు మనలో చైతన్యం కలిగిస్తాయని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్తిస్నుటన్నాను ఆయన నివాళులు అని తెలిపారు.

## 16న భూలక్ష్మ అఖండ కోటి దీపారాధన

**ప్రజాపక్షం/రేగోడ్:**దీపం పరమ జ్యోతి స్వరూపమని శ్రావణంలో ప్రతి ఒక్కరు దీపాలు వెలిగించాలని దుద్యాల సర్వేశ్వర పురం పీఠాధిపతి అంబికా శివయోగి అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో ని దుద్యాల ఆశ్రమంలో ఈ నెల 13 నుంచి 17 వరకు శ్రీహరిహర బ్రహ్మ శివకేశవ వార్షికోత్సవం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 16న శ్రీ భూలక్ష్మ అఖండ కోటి దీపారాధన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ దీపారాధనకు భర్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన సదుస్సు




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల మేరకు సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య న్యాయ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సంగారెడ్డి నందు న్యాయ అవగాహన సదుస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు మహిళా హక్కులు,చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యా య సేవల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ఆథారిటీ కార్యదర్శి సహా సీనియర్ సివిల్ జడ్జీ బి. సౌజన్య హాజరై విద్యార్థిలు ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా తన హక్కులను తెలుసుకోవడం చట్టాన్ని ఆర్థం చేసుకోవడం, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందడం అత్యంత అవసరమని తెలిపారు. చట్టం ప్రతి పౌరునికి రక్షణ కవచం వంటిదని మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో ధైర్యంగా నిలబడాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు ,గృహ హింస, నిరోదక చట్టం డౌరి నిషేద ,చట్టం ,బాల్య వివాహ నిషేద చట్టం సైబర్ నేరాల నివారణ ,ఉచిత న్యాయ సహయ సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్ లైన్ 181 బాలల కోసం , 1098 వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా చట్టపరమైన జ్ఞానాన్ని పెంపొందించుకున సమాజంలో సక్రమైన చట్ట అవగాహన కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆమె జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీకి దన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు ,విద్యార్థినులు, పారా లీగల్ వాలంటీర్లు, జిల్లా లీగల్ సర్వేసెస్ ఆథారిటీ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# నేటి ప్రజావాణికి 31 వినతులు

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**ప్రతి వారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్‌కు 31 వినతులు వచ్చాయి . ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహించాలని అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, డిఆర్ఓ పద్మాజ రాణిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు ,పిర్యాదులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబందిత శాఖాధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి పరిధిలో పరిష్కరించగలిన వాటిని వేంటనే పరిష్కరించాలని ,పరిధికి సంబందించి కాని అంశాలపై దరఖాస్తుసుదారులకు సరైన సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 31 దరఖాస్తులు స్వీరించబడ్డాయని వాటిని సంబందిద శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 31 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వాటిని సంబందిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు.జిల్లా పరిషత్ సీఈఓ జానకీ రెడ్డి , పిడిడి ఆర్ డిఓ జ్యోతి రెవెన్యూ పోలీసు,పంచాయతీ రాజ్, వ్యవసాయం ,విద్య ఆరోగ్యం సంక్షేమ శాఖల అధికారులు తదితర విభాగాల అదికారులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కు కోసం భూ సేకరణ గ్రామ సభ

రైతులతో ఆర్‌డిఒ రాజేందర్ ముఖాముఖికి

**ప్రజాపక్షం/ కొండాపూర్:**మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో గల 92 సర్వే నెంబర్‌లో 293 ఎకరాల విస్తీరణంలో ప్రభుత్వ టీజీఐఐసి ద్వారా పారిశ్రామిక పార్క్ ఏర్పాటు కు రంగం సిద్దం చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం అధికారులు మునిదేవుని పల్లి గ్రామంలో 92 సర్వే నెంబర్‌లో ఉన్న రైతులతో భూ సేకరణ నిమిత్తం అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవన్యూ అదికారి రాజేందర్ కొండాపూర్ తహసీల్దార్ బి.అశోక్ మండల రెవెన్యూ అదికారులు పాల్గొని రైతులతో మాట్లాడి రైతుల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడుతూ తాము ఈ భూమిలోనే పంటలను పండించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, ఇప్పుడు ఈ భూమిలో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయడంతో మేము జీవనోధారాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ,అధికారులు తమకు తగిన న్యాయం చేయాలని 2013 చట్టం ప్రకారం మూడింత భూమ కుటుంబంలో ఒకరికి ,ఉద్యోగం ,200 గజాల ప్లాటు ఇవ్వాలని అధికారులను కోరారు . అదే విదంగా 92 సర్వే నెంబర్‌లో మునిదేవుని పల్లి గ్రామస్థులకు కాకుండా వేరే గ్రామాలకు సంబందించిన వారికి భూములు ఉన్నందున వెంటనే వాటిని తొలగించాలని గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు కోరారు. సంబందిత విషయాలపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూరేలా చేస్తామని అధికారులు రైతులకు తెలిపారు. రెవెన్యూఅధికారులునాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కూలిపోయే దశలో బ్రిడ్జి పరిశీలించిన కార్యదర్శి



**ప్రజాపక్షం/నిజాంపేట్:**గత నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, చెరువులు, బ్రిడ్జిలు అతలాకుతలమైన విషయం విదితమే. నిజాంపేట మండలం నందగోకుల్, కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం ఇస్సానగర్ వెళ్లే రోడ్డు మార్గంలో గల సరిహద్దు బ్రిడ్జి వరద ఉధృతికి బ్రిడ్జి కింద మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంత ఏర్పడి ప్రమాదాన్ని సంతరించుకుంది. విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి సోమవారం బ్రిడ్జినీ పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు. ఈరోడ్డుగుండాభారీ వాహనాలు వెళ్ళవద్దని సూచించారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:**ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శివయ్య, కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

పట్లోళ్ల మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ కొండాపూర్ :**కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామంలో గల 92సర్వే నెంబర్‌లో ప్రభుత్వం టీజీఐఐసీ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్న నేఫథ్యంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం సరియైన న్యాయం చేయాలని మునిదేవునిపల్లి గ్రామానికి చెందినన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. సోమవారం మునిదేవుని పల్లి లో ఆర్డీఓ రాజేందర్ కొండాపూర్ తహసీల్దార్, అశోక్, భూములు కోల్పోతున్న రైతులతో భూసేకరణ నిమిత్తం అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన మల్లారెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు తగిన న్యాయం చేయాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా భద్రకాళి వీరభద్రేశ్వర్ స్వామి కళ్యాణోత్సం



**ప్రజాపక్షం/రేగోడ్:**మండల కేంద్రంలో ని శ్రీ గోకర్ణేశ్వర ఆలయంలోని సోమవారం వీరభద్రకాళి వీరభద్రేశ్వర్ కళ్యాణోత్సం వైభవంగా జరిగింది పూజారి మహేష్ నిర్వహించగా గురు శివ స్వాములు శివశంకర్ సంగమేశ్వర్ దంపతులలో కళ్యాణోత్సంవాన్ని జరిపించారు శివస్వాములు అయ్యప్ప స్వాములు శివ నామ స్మరణతో ప్రారంభించారు అన్నదాన కార్యక్రమాన్ని కలేటి సంద్య అశోక్ కుమార్ ఆద్యర్యంలో నిర్వహించారు కళ్యాణోత్సంవానిరకి మహిళలు ప్రజలు భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు ఈ సందర్భంగా శివ స్వాములకు అయ్యప్ప స్వాములకు పోలీస్ కృష్ణ నూతన వస్త్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైకోడ్ పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ మాజీ పిఎస్ చైర్మన్ శ్యామ్ రావు రాధా కిషన్ గుప్తా వట్పిల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా రమేష్ గుప్తా ..నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు అన్నారు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పూజారి మహేష్, శివ స్వాములు తెలిపారు పాల్గొన్నారు

## అధికారులతో ట్రైనీ ఐఎఎస్‌ల సమన్వయ సమావేశం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామంలో ట్రైనీ ఐఏఎస్‌లు సోమవారం గ్రామస్థాయి అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో ముచ్చటించి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి టీచర్లు పిల్లలతో మాట్లాడారు .మంగళవారం శ్రమదాన కార్యక్రమం,సబ్‌సెంటర్ తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు ఇవ్వొద్దు

ఎఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ :** మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రీం కోర్టు గైడ్లెన్స్ ప్రకారం ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదని, సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గంలో అక్షయపాత్రకు ఇవ్వడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐటీయూసి రాష్ట్ర కమిటి సభ్యులు కుంటాల రాములు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం పెండింగ్‌లో ఉన్న కొడిగుడ్లు, అల్పాహారం బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంపాల రవీంధర్, అధ్యక్షురాలు ప్రేమ్ పావని, సత్యమ్మ, బి సునిత, లక్ష్మీ, గజేందర్, కళాబాయి, యశ్వంతరావు, గంగమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ అభ్యర్థి నవీన్ గెలవాలని ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** జూబ్లిహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుసుకోసం మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సోమవారం యాదవ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఒపై గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట ఎంపీవో మల్లిఖార్జున్‌పై సోమవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 18 మంది పంచాయితి కార్యదర్శులు గ్రీవెన్స్‌లో కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయితి కార్యదర్శులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ఎంపీవో మల్లిఖార్జున్‌పై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని అతని నుంచి తమను కాపాడాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ విషయమై ఎంపీవో మల్లిఖార్జున్‌ను వివరణ కోరగా కొందరు కార్యదర్శులు గిట్టనివారు తనపై ఆరోపణలు చేశారని, అందులో వాస్తవం లేదని వెల్లడించారు. ఇదంతా కావాలని చేశారన్నారు.

## మైనారిటీల పట్ల సిఎం వ్యాఖ్యలు దురదృష్టకరం

బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జుబేర్ పాష



**ప్రజాపక్షం/గజ్వేల్:**మైనారిటీలు అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ లేనిదే ముస్లింలు లేరని సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం దురదృష్టకరమని, విడ్డురంగా ఉందని బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జుబేర్ పాష, సీనియర్ నాయకులు విరాసత్ అలీ, పట్టణ పా ర్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. సో మవారం గజ్వేల్ లోని కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని ముస్లింలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మైనారిటీల పాత్ర కీలకమైందని, సమైక్య వాదులకు వ్యతిరేకంగా పోరాడి కెసిఆర్ అండగా నిలిచినట్లు గుర్తు చేశా రు. గత ప్రభుత్వ హయాంలో హోంశాఖ మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా చేసి మైనారిటీలను గౌరవించినట్లు చె ప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒరిగిందేమి లే దని, గొప్పలు తప్ప ఎలాంటి పథకాలను వర్తింప చేయలేదని అన్నారు. ఎంతో మంది సీనియర్ నాయకులు కాం గ్రెస్ పార్టీలో ఉండగా ఎలాంటి అనుభవం లేని అజారుద్దీన్‌ను మంత్రిగా చేసిందని, కేవలం జూబ్లీహిల్స్ బైఫోల్ లో మైనారిటీల మెప్పు కోసం ఆ పార్టీ యత్నిస్తుందని పే ర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మ జీద్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ యూసఫోద్దీన్, వా జిద్, మాజీ కో ఆప్షన్లు ఇక్బాల్, నేతలు పర్వేజ్, ఉమర్, గులాం, రి యాజ్, అహ్మద్, జమీల్, అల్తాఫ్, బాబా, షేర్ అలీ, పాష, నవాజ్, జహంగీర్, అక్రమ్‌పాల్గొన్నారు.

## సిద్దిపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నేతి కైలాసం

ప్రధాన కార్యదర్శిగా తిప్పరాజు మధుసూదన్ ఘన విజయం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నేతి కైలాసం ఎన్నికైనారు. నేతి కైలాసం సమీప ప్రత్యర్థి అయిత బాలరాజేశంపై 813 మేజార్టీతో ఘన వి జయం సాధించారు. మొత్తం 4759 ఓట్లు పోల్ కాగ నేతి కైలాసంకు 2056 ఓట్లు రాగా. అయత బాలరాజేశంకు 1243 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా తిప్పరాజు మదుసూదన్ ప్రత్యర్థి కొర్తివాడ శ్రీకాంత్‌పై 897 ఓట్ల మేజార్టీతో విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా ఐదుగురు మురంశెట్టి సంతోష్‌కుమార్ 2296 ఓట్లు సాధించి విజయం సాధించారు. అలాగే అంబడిపల్లి భాస్కర్ 2200ఓట్లు, బెజగామ రాములు 1998 ఓట్లు,కాసనగొట్టు రవి 1948ఓట్లు, పోకల రాజేశంకు 1926 ఓట్లు సాధించారు. సంయుక్త కార్యదర్శిగా ఐదుగురు కూర శ్రీనివాస్ 2075 ఓట్లు, గందే సంతోష్ 2007ఓట్లు, మంచర్ల దుర్గప్రసాద్ 1886 ఓట్లు, నాగమల్ల కిషన్ 1817ఓట్లు, బచ్చు నాగేందర్ 1783 ఓట్లు సాధించి ఎన్నికైనారు. కోశాధికారిగా చందా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. విజేతలకు ఎన్నికల అధికారులు ఎన్నిక ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఆనంతరం విజేతలు స్వీట్లు పంచుకొని, టపాకాయలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు.

## మహిళా సంఘాల లోన్‌లలో ఇబ్బందులకు గురి చేస్తున్న విఒఎ

గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు మహిళల వినతి



**ప్రజాపక్షం/చిట్యాల:**మండల కేంద్రం లోని ప్రగతి మహిళా పొదుపు సంఘం సభ్యులకు లోన్లు ఇప్పించడంలో వివోఏ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రగతి మహిళా పొదుపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీలత, బుర్ర కోమల సంఘ సభ్యులతో కలిసి సంఘాన్ని విచ్చినం చేస్తూ మైలలని చూడకుండా దుర్భాషలాడుతున్నాడని మానసికంగా బాధపడుతూ వివో ఏ చందర్, అతని సతీమణి మండల సమైక్య అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ సరస్వతి పై గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామన్నారు. ప్రగతి సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీలత, కోమల లు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళా సంఘాలు సక్రమంగా నడిస్తే ఆ సంఘాలకు ప్రభుత్వం వడ్డీ మాపి ఇస్తుందని సంఘాన్ని నెలసరిగా సక్రమంగా బ్యాంకుకు పొదుపు డబ్బులు చెల్లిస్తూ లోన్లు తీసుకుంటుంటే రెండు లక్షల లోనుకే 10 వేల రూపాయలు ఇవ్వమని డిమాండ్ చేస్తూ మహిళలకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఇవె కాకుండా మహిళ సంఘులో అవినీతికి పాల్పడుతున్న వీరిద్దరి భార్యాభర్తల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని తెలుపుతూ,సంబంధిత జిల్లా అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాయి నికిత, ఏం రాధిక, పి శిరీష, కే.రమాదేవి, పి.అనూష, పిట్టల అనూష, గంగాధరి రజిత, మార్క మానస పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కవిత పూజలు



**ప్రజాపక్షం/గణపురం:**ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో కార్తీక సోమవారం దేవాదాయ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నందనం కవిత కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం వారిని శాలువాలు పూలమాలలతో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించారు.

## నిరుపేదలకు ఆసరాగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదింటి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా ఆసరాగా నిలుస్తాయని నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గోమారం గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మి కి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ. 60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారులకు అందజేశారు. పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు దొంతిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కొండపోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని తిగుల్‌నర్సాపూర్‌లో వెలసిన శ్రీ కొండపోచమ్మ ఆలయంలో మూడు రోజులు జరిగే వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో మొదటగా ప్రధాన అర్చకులు గణపతిపూజ, పుణ్యాహవచనము, అఖండ దీపస్థాపన,రుత్విగ్వరణము, అగ్నిప్రతిష్టాపన, మూలమంత్ర హవనము, అభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయ ఈఒ రవికుమార్, రినోవేషన్ కమిటి సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వార్షికోత్సవాలకు అంకురార్పణ చేశారు.

## పత్తి దగ్ధంపై విచారణ..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల కేంద్రానికి చెందిన రైతు బండి ఎల్లయ్య ఇంటి వద్ద ఇటీవల పత్తి దగ్దమైన ఘటన చోటుచేసుకోవడంతో సోమవారం స్థానిక తహశీల్దార్ కె.శ్రీకాంత్ సిబ్బందితో కలిసి దగ్ధమైన పత్తిని పరిశీలించారు.ఘటనకు గల వివరాలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన మాంకాళి అంతగిరి ఇటీవల మరణించగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాధిత కుటుంబాన్ని పరిమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,ఏఎంసి వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర రవి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటు నదీ స్నానాలు.. ఇటు ఆలయ దర్శనాలు

కాళేశ్వరం క్షేత్రంలో కొనసాగుతున్న కార్తీక వైభవం

**ప్రజాపక్షం/కాళేశ్వరం;**కార్తీకమాసం సందర్భంగా భక్తుల నదీ స్నానాలకు,ఆలయ దర్శనాలకు ప్రత్యేకత ఏర్పడటంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రానికి సోమవారం భక్తుల తాకిడి భారీగా పెరిగి రద్దీగా మారింది. మహాదేవునికి ప్రీతికరమైన కార్తీక సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం ఒకవైపు గోదావరి లో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వదిలిపెడుతుండగా మరోవైపు ఆలయంలో స్వామి వారి దర్శనాలు, ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు లక్షవత్తులు వెలిగించిన భక్తులతో ఆధ్యాత్మిక వైభవం సంతరించుకోగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహస్ర దీపాలంకరణ,కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## సోమేశ్వర స్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి సోమవారం భక్తుడు లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. సూర్యపేట జిల్లా కేంద్రానికి చెందిన కీసర వెంకటరెడ్డి, విజయశ్రీ దంపతులు ఆలయానికి కార్తీక మాసం పురస్కరించుకుని ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ వెంకటయ్య, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలోనే కొనసాగించాలి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉచిత ప్రైమరీ ప్రధాన మంత్రి శ్రీవిద్య కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రాలలో కొనసాగించాలని మండల విద్యాశాఖ అధికారి కళావతికి సోమవారం అంగన్వాడి టీచర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో ఉచిత ప్రైమరీ ప్రధానమంత్రి శ్రీవిద్య క్యాక్రమాన్ని అంగన్వాడి కేంద్రాలలో కొనసాగించాలని, అలాగే ప్రభుత్వం పనిచేస్తున్న ప్రధానమంత్రి శ్రీవిద్య వాలంటీర్లను అదే అంగన్వాడి కేంద్రాలలో కొనసాగించాలంటూ కోరారు. నిర్మల, మంగమ్మ, రామతార, సరిత, భాగ్యమ్మ, రేణుక, నిర్మల, పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ ఫీజు చెల్లింపు

**ప్రజా పక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సోమవరపు యుగంధర్ మ్యాథ్స్ అసిస్టెంట్ సోమవారం పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ స్టడీ మెటీరియల్, టీ షర్ట్, శిక్షణ ఎగ్జామినేషన్ ఫీజ్ నిమితం 1500 చొప్పున మంద దినేష్, దాసరి శశాంక్ విద్యార్థులకు 3000 రూపాయలు,క్రీడా విద్యార్థులకు గైడ్స్, పెన్స్ ను ప్రధానోపాధ్యాయురాలు శైలజ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతో పాటు కంప్యూటర్ ఎఐ పరిజ్ఞానం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రఘువీర్. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## మూగజీవాల అపహరణ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల,గుండ్లసాగర్ గ్రామశివారులోని బొజ్జ రాజు కు సంబంధించిన వ్యవసాయ క్షేత్రం వద్దగల షెడ్‌లో వివిధ రకాల మూగజీవాలైన 150 గొర్లు,30 మేకలు,15 బర్లు 2 ఎడ్లు,కోల్లు కలవు వాటి సంరక్షణార్థం పనిమనుషుల ఏర్పాట్లను కూడా చేశాము,కానీ తేది 07.11.2025 తెల్లవారు జామున 03 : 05 నిమిషాలకు కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు నావ్యవసాయ క్షేత్రంలోని షెడ్‌లోకి వచ్చి 3 గొర్రె పోతులు,3 మేక పోతులు,అపహరించారని స్థానిక పోలీస్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరగుతోందని ఎస్ఐ సురేష్ తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం, తొర్రూరు :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తొర్రూరు ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై నిరంతరం ప్రయాణం చేస్తున్న గ్రానైట్ లారీల డ్రైవర్లకు ఎస్ఐ ఉపేందర్ దుబ్బతండా వద్ద పెట్రోల్ పంపు వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేందర్ మాట్లాడుతూ గ్రానైట్ లారీ డ్రైవర్లు అధిక బరువుతో వాహనాలు నడపకూడదని, వాహనాల స్పీడును నియంత్రించి జాగ్రత్తలు తీసుకుంటూ నడపాలని సూచించారు. వాహనం నడిపే ముందు తగినంత విశ్రాంతి తీసుకోవాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. గ్రానైట్ లారీల అనుమతి పత్రాలు, రవాణా చలాన్లు తనిఖీ చేసి అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. అనంతరం వరంగల్, ఖమ్మం జాతీయ ప్రధాన రహదారిపై గుంతలు ఉండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున పోలీసు అధికారులు స్పందించి గుంతలను పూడ్చే పనులను ఎస్ఐ ఉపేందర్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు రాజు, పరమేశ్, బావ్‌సింగ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో దొంగతన కేసు ఛేదన

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన పుల్యాల రజిని గారి ఇంట్లో జరిగిన దొంగతనం పై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా పసర ఎస్ఐ అచ్చ కమలాకర్ ఆదివారం నాడు క్రైమ్ నంబర్ 249/202ఉఎస్ 331,4 305ఎ బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు కేసు గ్రేవ్ నేచర్ కావడంతో దానిని వెంటనే సీఐ పస్రా పి దయాకర్ గారికి బదిలీ చేయడం జరిగింది సీఐ పి దదమాకర్ ఎస్ఐ ఏ కమలాకర్ ఎస్ఐ సతీష్ ఎస్ఐ ఆంజనేయులు సిసిఎస్ సిబ్బంది క్లూస్ టీమ్ సహకారంతో దర్యాప్తు చేపట్టారు సమర్థవంతమైన విచారణ వలన దొంగిలించిన బంగారు ఆభరణాలు నగదు రూ 2,10,000 మొత్తం విలువ రూ 16,10,000ను రికవరీ చేయడం జరిగింది దర్యాప్తులో బుస్సాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ దొంగతనలో పాల్పడినట్లు తేలింది కుక్కల రాజు ఎస్/ఒ వెంకన్న వయసు30సంవత్సరాలు కండెల పద్మ డబ్ల్యు/ఒకేశవులు వయసు30 సంవత్సరాలు పెరుమాండ్ల భాగ్యలక్ష్మి డబ్ల్యు/ఒదేవేందర్ వయసు 30 సంవత్సరాలు నిందితులు అర్థిక ఇబ్బందుల కారణంగా ఫిర్యాదుదారు ఇంట్లో నగదు ఉందని ముందుగా తెలుసుకొని ఈ దొంగతనానికి పాల్పడ్డారు సిఐ పి దయాకర్ నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు ఈ కేసును కేవలం 24 గంటల లోపే చేదించిన పస్రా పోలీసు బృందంలోని సిఐ పస్రా ఎస్ఐలు సిసిఎస్ సిబ్బంది క్లూస్ టీమ్‌లను ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్ పి ఐపిఎస్ ములుగు ఎస్డిపిఒ ఎన్ రవీందర్ అభినందించారు రికవరీ చేసిన ఆస్తి వివరాలు గుత్తుల నెక్లెస్ 20 గ్రాములు కటింగ్ బాల్ చైన్ 10 గ్రాములు పుష్పరాగ ఉంగరం 5 గ్రాములు లవ్ షేప్ కమ్మలు 2.5 గ్రాములు బీరకీయ బుట్టలు 1 జత 2.5 గ్రాములు ఒక జత బుట్టాలు 2 గ్రాములు రాళ్ల కమ్మలు 1 జత 4 గ్రాములు 4 చైన్‌లతో కూడిన కమ్మలు 4.8 గ్రాములు 2 జతల కమ్మల బుట్టాలు 20 గ్రాములు 2 జతల మాటీలు 3 బంగారు గుండ్లు 10 గ్రాములు మంగళసూత్రం 40 గ్రాములు మొత్తం బంగారు ఆభరణాలు బరువు 120 గ్రాములునగదు210000మొబైల ఫోన్లు 2 రికవరీ చేశారు.

## విద్యార్థులకు ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రి



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన పార్ల మెంటు పరిదిలోని సిద్దపేట జిల్లాలో పదతవరగతి విద్యార్థులకు లక్ష41 వేయి025 మొత్తాన్న తన నెల సరి వేతనం నుండి చెల్లించుటకు చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కె హైమవతి కి సోమవారం సిద్దిపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్‌రెడ్డి మరియు హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మ రెడ్డి, మండలఅధ్యక్షుడు భూక్య సంపత్‌తో పాటు నీలదీనేశ్,సాయి కిరన్,అధ్వర్యంలో అందచేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మోధిగిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఘశాల విద్యార్థులకు అందరికి పరీక్ష రుసుం నేనె చెల్లిస్తానన్న మాట ప్రకారం తన వేతనం నుండి చెలలించారని అయన పేర్కోన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి పేద వారే కాబట్టి వారి చేయుతనందించే అలోచనతో ఈ లాంటి నిర్ణయం తీసుకోవడం సుభపరినామని అన్నారు.ఈ సందరర్భండా మంత్రికి బిజెపి నాయకులు ధన్యావాదంలు తెలిపారు.

## సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని పింగిళా మహిళా కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చంద్రమౌళి అన్నారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 విభాగాల ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాములు అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యానాయక్, డాక్టర్ సుజాతలతో కలిసి ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.పోచయ్య మాట్లాడుతూ జాతీయ సేవా పథకం విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని చెప్పారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఎంఇఓ మహంకాళి బుచ్చయ్య, రిటైర్డ్ హెచ్ఎంలు ఎ.కృష్ణారెడ్డి, ఎం.రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతికుమార్, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.సునీల్, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ



**ప్రజాపక్షం/తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నాంచారిమడూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రూ.16వేల విలువ చేసే మైక్ సెట్, పదవ తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. క్లబ్ సభ్యురాలు అనుపమారెడ్డి జన్మదినం సందర్భంగా నాంచారిమడూరు పాఠశాలలో రూ.3వేల విలువ చేసే సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విష్ణు ఐఐటీ పరీక్ష పీజు కట్టి ఐఐటీలో ప్రవేశం పెందే విధంగా ప్రోత్సహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. డిస్ట్రిక్ జీఎల్‌టీ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.శారద సహకారంతో మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ అవేర్నెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరన్న, లయన్స్ క్లబ్ ప్రతినిధులు వేముల మంజుల, స్వాతి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రానికి చెందిన ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యుడు ఎనగందుల సోమనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తొర్రూరు ఎలక్ట్రీషియన్ సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం తొర్రూరు అధ్యక్షుడు నిమ్మల యాకన్నగౌడ్ మాట్లాడుతూ ఎనగందుల సోమనారాయణ అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి రూ.52వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సోమనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు నర్సింహా, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, సోమన్న, గట్టు కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళకు కార్తీక సోమవార శోభ

### స్వామివారికి, భవానీ మాతకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఐ దంపతులు



**ప్రజాపక్షం/గణపురం:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు కార్తిక సోమవారం శోభ సంతరించుకుంది. సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మి దంపతులు గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రలు చీరే సారే సమర్పించారు. అనంతరం స్వామివారిని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ కళాకారులకు తీరని లోటు









**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త, రచయిత, ప్రజా కవి, గాయకులు అందె శ్రీకి జగదేవ్‌పూర్ మండలంతో విడదీయరాని అనుబంధం ఉంది. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ ప్రారంభ దశకంలో జగదేవ్‌పూర్‌లో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర అవశ్యకతను వివరిస్తూ ఇక్కడి రాష్ట్ర ఉద్యమకారుల్లో స్ఫూర్తిని నింపారు. ఉద్యమ కాలంలో తెలంగాణ పాటలతో ప్రజల్లో తెలంగాణ వాదాన్ని ఓ బలమైన శక్తిగా రూపుదిద్దుకునేలా చైతన్యం చేశారు. అందె శ్రీ అకాల మృతి పట్ల పలువురు అభిమానులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**హుస్నాబాద్:** దళిత బహుజన వాగ్గేయకారుడు అందెశ్రీ పండిత సామరులందరిని తన పాటలతో అలరించి తన నిజమైన ప్రజాకాళాకారుడని అందెశ్రీ అందరివాడని అయన లేని లోటు ఎవ్వారుల తీర్చలేరని పట్టణ ప్రముఖులు కోనియాడారు. అందెశ్రీ హఠాత్ మరణానికి చింతిస్తు సోమవారం హుస్నాబాద్ పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తాలో జెఎసి జన జాగృతి కళాసమితి సంయుక్త అధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అందెశ్రీ మరణ తెలుగు ప్రజనీకానికి తీరని లోటన్నారు. జెఎసి కన్వీనర్ మీరన్న యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజా కవి ప్రకృతి కవి ,అందెశ్రీ తన కవిత్వంలో మట్టి వాసనతో కూడిన జీవన సౌందర్యం ఉంటుందని అన్నారు. జనజాగృతి అధ్యక్షులు ముక్కెర సంనత్, నాయకులు కెయకొంరయ్య, లక్ష్మ న్, వడ్డెపల్లి లక్ష్మ న్, రవిందర్, గాదెపాక రవిందర్, తో పాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**మద్దూర్/ధూళ్మిట్ట:** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత మలి దశ ఉద్యమాన్ని తన రచనలతో పాటలోఉగ్రూతలుగించిన గోప్ప సాహితి కిరణం అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమర్ గౌడ్ అన్నారు.సోమవారం అందెశ్రీ పార్థివ దేహనికి పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అందెశ్రీ ఎల్లప్పుడు గుర్తుండేలా సిద్దిపేట జిల్లాకు అందెశ్రీ సిద్దిపేట జిల్లాగా పేరు మార్చి ట్యాంక్ బండ్‌పై వారి విగ్రహన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ప్రత్యేక గౌరవాన్ని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా ప్రాంత ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**జనగామ :** ప్రముఖ కవి, రచయిత, తన చిన్ననాటి మిత్రుడు అందెశ్రీకి జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి విప్లవ జోహార్లు అర్పించారు. అందెశ్రీ మరణం పట్ల ధిగ్ర్భాంతికి లోనయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ అందె ఎల్లయ్య అలియాస్ అందెశ్రీ మద్దూర్ మండలంలోని రేబర్తి గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించాడన్నారు. విప్లవ పాటలు రాస్తూ ప్రజానాట్యమండలి కళాకారుడిగా చేర్యాల ప్రాంతంలో తమకు ఎంతో సుపరిచితుడుగా ఉండేవాడన్నారు. అంతట మహోనీయుడిగా పరిచయం ఉన్న వ్యక్తిగా ,భారత కమ్యూనిస్టు పార్టీ పరంగా విప్లవ అభనందనలు తెలిపారు.

**కమలాపూర్:** ప్రముఖ కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. అందెశ్రీ అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక సంతాప ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమకాలంలో తన సాహిత్యంలో తెలంగాణ ప్రజలను ఉద్యమం వైపు కదిలించి, స్వరాష్ట్ర ఉద్యమ సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిదని అన్నారు. సాహితీరంగం ఉన్నంత కాలం ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయన చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు.

**చిట్యాల:** ప్రజా కవి అందెశ్రీ అప్పాల మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జన్నె యుగేందర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రజా కవి అందెశ్రీ అకాల మరణానికి చింతిస్తూ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అందె శ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం యుగేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాం దగ్గర రేబర్తి గ్రామంలో అందెశ్రీ (అందే ఎల్ల) జన్మించారని చదువు లేకున్నా గొర్ల కాపరిగా పని చేసి ప్రకృతితో అనుబంధం ఏర్పరుచుకుని ప్రజల మాటలను అలుకువుగా వాడే మాటలను అల్లుకుని ఎన్నో చైతన్యవంతమైన పాటలను రాశాడని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించారన్నారు. జానపద గేయ రచయిత దాసారపు నరేష్, ఏవైఎస్ రాష్ట్ర కార్యదర్శి పుల్ల మల్లయ్య, కళాకారులు పాల్గొన్నారు.

**హనుమకొండ టౌన్ :** ఉద్యమ స్ఫూర్తి గీత రచయిత గళం మూగబోయిందని,తెలంగాణ సాధనలో ఉద్యమకారులకు ప్రేరణ కలిగించిన జయ జయహే తెలంగాణగీత రచయిత అందెశ్రీ మరణం తీరని లోటని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. మానవత విలువలు నశిస్తున్నాయి అంటూమాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అన్న పాట ఎంతో మంది హృదయాలను కదిలింప చేసిందని ఆయన ఈ సందర్భంగా అంటూ అందెశ్రీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు.ప్రభుత్వ లాంఛనాలతో వారి అంత్యక్రియలు నిర్వహించటం ఆ మహానుభావునికి ప్రభుత్వం తరపున ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అభివర్ణించారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మొంథా తుపానుతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల రాములు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నష్టపోయిన పంటలను సోమవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ వరి ,మొక్కజొన్న ,పత్తి పంటలతో పాటు ఇతర పంటలకు నష్టపరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యూరియా దొరకక ఇబ్బందుల్లో సాగు చేసిన రైతులు తుపానుతో తీవ్రంగా నష్టపోయారన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి అందరు రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఎకరాకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా బిక్షపతి, మండల కమిటీ సభ్యులు భూనాద్రి వెంకటేశ్వర్లు, బానోతు తిరుపతి, బానోతు రాజు, వేలు రజిత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకు స్థాపన



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని వేపచెట్టు తం డా గ్రామ పంచాయతీ పరిధిలో ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ జడ్పీటిసి ఎడ్ల జగన్మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరవ్వగా ఇంటి నిర్మాణానికి సోమవారం ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మూడు దేవేందర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు గుగులోతు రాజు నాయక్, బానోతు రవి, జాటోత్ నరసింహ, పంచాయతీ కార్యదర్శి భూక్య సుధాకర్, యాకూబ్ దేవ్ పంతులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్పించాల్సిందే

### ఉమ్మడి జిల్లా బిసి జెఎసి చైర్మన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసుకున్న కాకతీయ యూనివర్సిటీ గడ్డ మీద మళ్లీ బిసిరిజర్వేషన్ల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిసి రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించి, బిసిలకు సత్వర న్యాయం చేయాలని, మేమేంతో మాకంతా వాటా అంటూ ధర్మంగా పోరాడుతున్న బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బిసిజెఎసి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో బిసివిద్యార్థి జెఎసి కాకతీయ యూనివర్సిటీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నేతృత్వంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ, బిసివిద్యార్థులు ధర్మదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిసి జెఎసి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ధర్మదీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి అన్ని రంగాల్లో వెనుకబడిన బిసి కులస్తులకు రిజర్వేషన్లు లేని కారణంగా బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడి, అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే, కేవలం బిసిలకు మాత్రం రిజర్వేషన్లు లేని కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా అణచివేతకు గురిచేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిసి విద్యార్థులు చేస్తున్న ధర్మదీక్షతోనైనా కేంద్ర ప్రభుత్వం బిసిలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు రావాలని, లేనియెడల ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి పటిష్టం చేసి, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరుబాట పట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. కేయూ పాలకమండలి సభ్యులు,బిసిజెఎసి రాష్ట్ర కన్వీనర్ డా. చిర్ర రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పంతానికి పోయి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును అడ్డుకొని బిసిలకు అన్యాయం చేయొద్దని,బిసిరిజర్వేషన్లను కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని, బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలలోని నాయకులంతా పార్టీలకతీతంగా బిసి ఉద్యమంలో కలిసి రాకపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. కొందరు అగ్రవర్ణ పార్టీలకు తలొగ్గిన నేతలు బిసి ఉద్యమాన్ని నీరు కార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి విద్యార్థులు రిజర్వేషన్లను సాధించేందుకు పోరుబాట పట్టారని, వారి పోరాటం ఉగ్రరూపం దాల్చకముందే కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి బిసిలకు జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్మదీక్షను తెలుగు డిపార్ట్మెంట్ హెచ్ఒడి మామిడి లింగయ్య నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి బిసిజెఎసి వైస్ చైర్మన్లు బొనగాని యాదగిరి గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, దొడ్డపల్లి రఘుపతి, బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బిసి నాయకులు బక్కి అవినాష్, ప్రొఫెసర్లు మండ సారంగపాణి, శ్రీనివాసరావు, ఆకుతోట శ్రీనివాస్, సంఘాని మల్లేశ్వర్, కృష్ణ యాదవ్, సంకినేని వెంకన్న, రమేష్, బీసీ విద్యార్థి నాయకులు సుమన్, అజయ్, గణేష్, రాజశేఖర్, రాజ్ కుమార్, నితిన్, సంజీవ్, రాజేష్, అనిల్, వినోద్, సాయి కృష్ణ, మహేష్, నాగరాజ్ యాదవ్, నాగరాజు పటేల్, చిర్ర సుమన్, వేముల మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.